ఆరోజు నుంచీ రోజూ కారు మలుపు తిరిగుతుంటే ఆదుకాణాన్ని గమనించేవాడ్ని ప్రతీ రెండురోజులకీ పొత్తులు కొనుక్కునేవాడిని

అతని వ్యాపారము రోజురోజుకీ పెరిగింది ఒక్కొక్కప్పుడు రాత్రి రెండు గంటలవరకూ కూడా వ్యాపారము చేసేవాడట! ఆ సంగతి అతనే నాకు చెప్పాడు.

ఆ రోజు సాయంత్రము అతను చాలా నీరసముగా కనబడ్డాడు. "ఏమిటి తాత అలావున్నావు ఓంట్లో బాగోలేదా!" పొత్తులు ఎంచుతూ అడిగేను నేను.

"బాగానే వుంది బాబు కొద్దిగా నీరసముగా వుంది. నిన్న రాత్రి అంతా యిక్కడే వుండిపోయాను కధా!" పొత్తులు కుంపటిలో వేస్తూ అన్నాడు అతను "మరి పొద్దునే మావూరెళ్ళి పొత్తులు తెచ్చుకోవలసి వచ్చింది అందువల్ల...."

"మీవూరు దగ్గరె అన్నావు కదా ఊరిలో నీకెవరున్నారు". రెండు వారాల పరిచయం వల్ల ఏర్పడిన చనువుతో నేను అడిగేను

"నాకెవరున్నారు బాబు, ఈ రోడ్డు తప్ప"

"మరి ఎందుకు ఇంత శ్రమపడుతున్నావు ఎవరి కోసము ఈ సంపాదన?"

"అదేం మాట బాబూ నాకోసమే కొంతనాకు మిగిలినది నాలాగా సంపాదించలేని వారికోసము మనతోపాటు మనవాళ్ళను కూడా పైకి తేవాలి కదా మరీ!"

ఆమాట విని ఆశ్చర్యముతో వుండిపోయాను ఆ తర్వాత ఓ నెలరోజులు నేనారోడ్డు మీదవెళ్ళలేదు.

మళ్ళీ నేను వెళ్ళినప్పుడు దుకాణం దగ్గర రద్దీబాగా పెరిగిపోయివుంది. రోడ్డుకూడలిలో జవాను కూడా కనబడ్డాడు. పొత్తులు ఎరుకుంటూ ఉంటే తాతకు దగ్గరగా కనబడింది ఒక ఆవు. పొత్తులు వలిచి తొక్కలు ఆవుకేస్తున్నాడు అతను.

"ఈ ఆవు.......".

"ఇక్కడిక్కడే తచ్చాడుతూ కనబడిందిబాబు తిండిలేక బక్కచిక్కిపోయిన దీన్ని

చూసి జాలివేసి నేనే చేరతీసాను ఇదిగో ఈ తొక్కలేవేస్తున్నాను".

అతని మాటలకు నాకు ముచ్చటవేసింది అతని సంస్కారానికి, మనసారా జోహార్లు అర్పించాను.

చాలా ఆకర్షణీయంగా కనబడింది ఆవు. నలుపేగానీ నుదుటి మీద నామాం లాంటి తెల్లటి మచ్చ కొట్టినట్టు కనబడుతోంది. ఆపైన వున్న ఎర్రటి చర్మశకలాలు పోలీసువాడు పెట్టుకునే టోపీలా ఉంది.

ముందుకు నడిచాను.

రోడ్డుదాటుతూ వుంటే దుకాణము దగ్గర ఏదో గందర గోళము జరుగుతునట్లు అర్ధమయింది అందురూ గుట్టుగా మాట్లాడుకుంటున్నారు. ఎవరో ఏడిస్తున్నట్లుగా వినబడుతుంది. జనాన్ని వెనక్కి తోసి ముందుకు వెళ్ళాను.

"ఎంతపని చేసావు నాకొంపకొల్లేరు చేసావు కదే, అయ్యోపాపం అని చేరతీస్తే" గుండెలు బాదుకుంటూ ఏడుస్తున్నాడు తాత.

"ఏమయిందండీ" నేనడిగేను.

"ఏముంది పాపం పోనీ కదా అని చేరతీస్తే పొత్తులన్నీ తినేసిపారిపోయిందండీ ఆవు".

నాకు బాధకలిగింది.

"పాపం ముసలివాడు" ఇంకో అతనుఅన్నాడు. "ఆ ఆవు మనిష పెంచిన ఆవు అని తెలియక చేరతీసినట్లున్నాడు ఫలితం అనుభవిస్తున్నాడు"

ఆంధ్రభూమి వారపత్రిక జూన్ 2002